సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్
శుక్రవారం 24 మే 2024
పేజీలు : 8


## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలి : కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 23) : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని రంగారెడ్జిది ల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. మిగతా 2లో

### విద్యార్థుల ఏక రూప దుస్తుల

# తయారీలో నాణ్యత పాటించాలి

- పాఠశాలల ప్రారంభానికి ముందే యూనిఫామ్ దుస్తులు విద్యార్థులకు అందజేయాలి
- ప్రభుత్వ పాఠశాలను ప్రైవేటు పాఠశాలల కంటే ధీటుగా తీర్చిదిద్దాలి
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ షామిర్ పేట, మేజర్ న్యూస్ (మే 23)ః జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ప్రారంభానికి ముందే విద్యార్థిని, విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించాలని,దుస్తుల తయారీలో నాణ్యత పాటించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అధికారుల ను ఆదేశించారు.గురువారం మూడుచింతలపల్లి మండలం కేంద్రం , కేశవరం, గ్రామాలను సందర్శించారు. మహిళా శక్తి టైలరింగ్ సెంటర్ లను స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ యూనిఫామ్ కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ గౌతం, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సాంబ శివరావు తో కలిసి సందర్శించి పరిశీలించారు. స్వయం సహాయక సంఘాల సభ్యుల చే స్కూల్ యూనిఫాం తయారు చేస్తున్న విధానాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇప్పటి వరకు ఎంత మేరకు కుట్టడం జరిగిందని అడిగి తెలుసుకున్నారు. మిగతా 2లో

### అసాంఘిక కార్యక్రమాలకు

# అడ్డా మర్పల్లి మండలం

▶▶ డ్రగ్స్,గాంజాయి. ▶▶ డీజిల్,పెట్రోల్, ▶▶ కల్తీకల్లు,టేకు కలపా మరెన్నో..?





మర్పల్లి మేజర్‌న్యూస్ (మే23) ఒక నాడు మర్పల్లి మండలం పచ్చటి పంట పొలాల తోతు లతూగేది, నేడు ఏ గ్రామంలో చూసిని రియల్‌భూంతో ప్రతి గ్రామంల ఫాంహౌజలువెలసి ఫాంహౌజ్ చుట్టూరా ఫెన్సింగ్ గెటు వేసి లలోప ఏమి జరుగుతుందో ఎవ్వరికి అంతుపట్టడంలేదనే చెప్పాలి. చాటు మాటుగా ఫాంహౌజ్‌లలో అధికశాతం అసాంఘీక కార్యక్రమాలకు అడ్డాగా మారిందనీ కొన్ని ఆరో పలనులున్నాయి.గత రెండు రోజులక్రితం మండలంలోని నర్సాపూర్ గ్రామంలోని ఓ ఫాంహౌజ్‌లో 48 సర్వేనెంబర్ భూమిలో డ్రగ్స్ తయారు చేస్తూన్న సమాచారంతో మహారాష్ట్రలోని థానేకుచెందినపోలీసులు అతడిని పటుకోవడానికి ప్రయత్నించగా పరారి అయినట్లు సమాఛారం. మర్పల్లి మండలంలో కొందరు పంటపొలాలలో అంతర్గత పంటగా గంజాయి సాగు చేస్తూన్నారనే సమాచారం ఉంది.దొరికితే దొంగ లేకుంటే ధొరా అన్నట్లు కొందరు వ్యవరిస్తూన్నారు. మిగతా 2లో

# కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండీఏ అధికారుల కూల్చివేతలు



- నిర్మాణాలు పదుల సంఖ్యాలు.. కూల్చివేతలు రెండు..
- మిగతా నిర్మాణాలపై చర్యాలు ఉంటాయా..?

గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 23) : కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాలపై నార్సింగి మున్సిపాలిటీ అధికారులు కొరడా ఝులుపించారు. గత కొన్ని నెలలుగా నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని వార్తా పత్రికల్లో కథనాలు, స్థానికుల ఫిర్యాదు మేరకు హెచ్ఎండీఏ, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం నార్సింగి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులు కలిసి కోకాపేట్‌లోని రెండు నిర్మాణాల స్లాబ్‌లను తొలగించారు. ఈ నిర్మాణాలపై కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కోకాపేట్ పరిధిలోని 250 గజాలలో జీ ప్లస్ 2 అనుమతులు తీసుకొని 7, 8 అంతస్తులు నిర్మించుకున్నారని అన్నారు. అనుమతులకు విరుద్ధంగా చేపట్టిన నిర్మాణాలను విడుతల వారిగా కూల్చివేతలు చేపడుతామని అన్నారు. నిర్మాణదారులు మధ్యవర్తుల మాటలు నమ్మి అక్రమ నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. ఎంత మేరకు అనుమతులు తీసుకున్నారో అంతవరకు నిర్మాణాలు చేపడితే నిర్మాణదారులు నష్టపోకుండా ఉంటారని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే ఎప్పటికైనా వాటిని గుర్తించి కూల్చివేయడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం స్థానికులు మాట్లాడుతూ.. కోకాపేట్‌లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత రెండు సంవత్సరాలుగా ఫిర్యాదు చేస్తున్నప్పటికీ పట్టించుకోకుండా ఆ నిర్మాణాలు పూర్తయ్యేంత వరకు మున్సిపల్ యంత్రాంగం ఏం చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను మొదటి దశలోనే గుర్తించి వాటిపై చర్యలు తీసుకొని ఉన్నట్లయితే నేడు ఈ పరిస్థితి తలెత్తేది కాదని అన్నారు. దీంతో పాటు కోకాపేట్‌లో 250 గజాలలో పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే కేవలం రెండింటిపైనే చర్యలు తీసుకొని చేతులు దులుపేసుకోవడం ఎంత వరకు సబబు అని ప్రశ్నిస్తున్నారు. మిగతా వాటిపై చర్యలు తీసుకుంటారా లేదా అని ప్రశ్నిస్తున్నారు. కోకాపేట్‌లోనే కాకుండా వట్టినాగులపల్లి, గౌలిదొడ్డి, మంచిరేవుల, నార్సింగి ప్రాంతాల్లో వందల కొద్ది అక్రమ నిర్మాణాలు ఉన్నాయని, వాటిపైన చర్యలు తీసుకుంటారా లేదా లోపాయికారి ఒప్పందం చేసుకుంటారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పని తీరు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఈ కూల్చివేతల్లో కమిషనర్ ప్రవీణ్‌కుమార్, టీపీఎస్ మణిహారిక, హెచ్ఎండీఏ, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 24న తాండూరులో మెగా విత్తన మేల

● రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి ● శాస్త్రవేత్త సుధారాణి



యాలాల మేజర్ న్యూస్ (మే 23): మండలం పరిధిలోని కాగ్నవాగు దగ్గరలో ఉన్న తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో విత్తనమేళా ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతులకు నాణ్యమైన విత్తనం అందించాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం మే 24న విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కేంద్రంగా పెద్ద ఎత్తున విత్తన మేళాను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా తాండూరులోని వ్యవసాయ పరిశోధన కేంద్రంలో కూడా విత్తనమేళా నిర్వహించారు. ఈ విత్తన మేళాలో తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం రూపొందించిన వివిధ కంది రకాలను తెలంగాణ కంది-3 (టి.డి.ఆర్.జీ-59) ఆశ (ఐ.సి.పి.ఎల్.87119) రకాల విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. దీంతో పాటు రైతులకు నూతన వంగడాల లక్షణాలు వాటి గుణగణాల పైన అవగాహన కలిగించడానికి శాస్త్రవేత్తలతో చర్చావేదికను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ పరిశోధన స్థానం,తాండూరు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సి. సుధారాణి అధ్యక్షతన నిర్వహిస్తున్నారు.వ్యవసాయ పరిశోధన స్థానంలో లభ్యమయ్యే కంది రకాలు నాలుగు కిలోల ప్యాకింగ్ తో అందుబాటులో ఉంటాయి. ఒక్క ప్యాక్ ధర రూ.600 కంది విత్తనాలు కావాల్సిన రైతులు తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానంలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొని,అదే విధంగా ఇతర పంటల విత్తనాలు అనగా వరి, మొక్కజొన్న, తీపి మొక్కజొన్న, ఆముదం,పెసర,మినుము, ఖరీఫ్ జొన్న,పచ్చజొన్న, పశుగ్రాస పంట విత్తనాలు, జీవన ఎరువులు, పరాన్న సూక్ష్మజీవులు మొదలైనవి పొందడానికి రాజేంద్రనగర్‌లో జరుగుతున్న ప్రధాన విత్తనమేళాను సందర్శించవలసిందిగా తాండూరు వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త,హెడ్ డాక్టర్ సి. సుధారాణి కోరుతున్నారు.

# కనుల పండువగా వెంకటాపూర్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం





ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 23): మండల పరిధి వెంకటాపూర్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి కల్యాణం గురువారం కనుల పండువగా జరిగింది. ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, నిత్యహోమం, బలిహరణ కార్యక్రమాలు జరిపించారు. అనంతరం ఆలయ అవరణలోని కల్యాణ మండపాన్ని పచ్చని తోరణాలతో సుందరంగా ఆలంకరించి అమ్మవార్లను, స్వామివారిని ప్రతిష్టించారు. ఆలయ చైర్మన్ ఉదారి వేణుగోపాల్ ముదిరాజ్ స్వామివారికి, అమ్మ వాళ్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కళ్యాణం గురించి వివరించి కళ్యాణం జరిపించారు అమ్మవార్లకు స్వామివారికి జిలకర్ర బెల్లం సమర్పించారు. వేదపండితులు భక్తులకు మాంగళ్యధారణ చూపించి కల్యాణం చేయించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు. స్వామివారికి ఒడిబియ్యాలు సమర్పించారు. అనంతరం భక్తులకు నీరుడి లక్ష్మీ-నరసింహ, నీరుడి మల్లేష్- సాయి శరత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కందుల నవీన్, శంకర్, లింగం, రామకృష్ణరెడ్డి, గుర్రం కళాపతి, కట్ట శేఖర్, ఆలయ ఈవో లగడపాటి బాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణం జరిపించారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ నీరుడి రామారావు, పులికంటి భాస్కర్ రెడ్డి , మాజీ సర్పంచ్ లు నీరుడి గీతాశ్రీనివాస్, బాల్ రాజ్, బుర్ర వెంకటేష్ గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వినోద్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారానికల్లా తీవ్ర తుపానుగా అల్పపీడనం.. రెమల్ తుపానుగా నామకరణం!

● ప్రస్తుత సీజన్‌లో రుతుపవనాలకు ముందు ఏర్పడుతున్న తొలి తుపాన్ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ మధ్య తీరం దాటే చాన్స్ ● సముద్రంలోకి వెళ్లవద్దని మత్స్యకారులకు వాతావరణశాఖ హెచ్చరిక

బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం మరింతగా బలపడుతోందని.. అది తీవ్ర తుపానుగా మారి ఆదివారం సాయంత్రానికి పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ ల మధ్య తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ప్రస్తుత సీజన్ కు సంబంధించి రుతుపవనాలకు ముందు ఏర్పడుతున్న మొట్టమొదటి తుపాన్ ఇదేనని అధికారులు తెలిపారు. హిందూ మహా సముద్రంలో ఏర్పడే తుపానులకు పెట్టే పేర్ల క్రమంలో.. ప్రస్తుతం ఉన్న పేరు రెమల్. దీనిని ఈ తుపానుకు పెట్టనున్నట్టు వెల్లడించారు.

**శనివారానికల్లా తుపానుగా మారి..**

బంగాళాఖాతంలో అల్పపీడనం పరిస్థితిపై ఐఎండీ శాస్త్రవేత్త మోనికా శర్మ మాట్లాడారు. "మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం శుక్రవారం ఉదయానికల్లా వాయుగుండంగా మారుతుంది. తర్వాత మరింత బలపడి శనివారం ఉదయానికల్లా తుపానుగా, ఆ తర్వాత తీవ్ర తుపానుగా మారుతుంది. ఆదివారం సాయంత్రానికల్లా పశ్చిమబెంగాల్, బంగ్లాదేశ్ ల మధ్య తీరం దాటే అవకాశం ఉంది.." అని ఆమె వెల్లడించారు.

**సముద్రంలోకి వెళ్లొద్దంటూ హెచ్చరికలు**

అల్పపీడనం తుపానుగా మారాక గంటకు 102 కిలోమీటర్ల వరకు వేగంతో గాలులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. మే 27వ తేదీ వరకు ఒడిశా, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల వారు చేపల వేట, ఇతర ఏ పనులపైనా సముద్రంలోకి వెళ్లవద్దని స్పష్టం చేసింది. ఇప్పటికే సముద్రంలోకి వెళ్లిన మత్స్యకారులు వెంటనే తీరానికి చేరుకోవాలని సూచించింది.

**పశ్చిమబెంగాల్, ఒడిశాల్లో భారీ వర్షాలు**

ఈ తుపాను ప్రభావంతో ఉత్తర ఒడిశా, పశ్చిమబెంగాల్, మిజోరం, త్రిపుర, మణిపూర్ రాష్ట్రాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే మిగతా తీర ప్రాంత రాష్ట్రాలపై ప్రభావం తక్కువగానే ఉంటుందని పేర్కొంది.

**కచ్చితంగా తీవ్ర తుపాను అని చెప్పేదెలా..?**

బంగాళాఖాతంలోని ప్రస్తుత అల్పపీడనం కచ్చితంగా తీవ్ర తుపానుగా ఎందుకు మారుతుందన్న దానిపై ఐఎండీ సీనియర్ శాస్త్రవేత్త డీఎస్ పాయ్, కేంద్ర భూవైజ్ఞానిక శాఖ మాజీ కార్యదర్శి మాధవన్ రాజీవన్ పలు వివరాలు వెల్లడించారు. సాధారణంగా అల్పపీడనం ఏర్పడినప్పుడు సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 27 డిగ్రీలు, అంతకన్నా ఎక్కువగా ఉంటే అది తుపానుగా మారుతుంది. ప్రస్తుతం బంగాళాఖాతంలో నీటి ఉపరితల ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. అంటే అల్పపీడనం అత్యంత సులువుగా, కచ్చితంగా తీవ్ర తుపానుగా మారుతుంది.

## సీఎం రేవంత్ రెడ్డి సోదరుని కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప



యాలాల కాంగ్రెస్ నేతలు యాలాల మేజర్ న్యూస్ :(మే23) మండల పరిధిలోని జక్కేపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని హైదరాబాద్‌లో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యాలాల మండలాభివృద్ధి అనునిత్యం ముందుండి కాంగ్రెస్ జెండాను అజెండాను ముందుకు తీసుకు వెళ్తానని మండల బీసీ సెల్ అధ్యక్షులు అమృతప్ప అన్నారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరెడ్డిని కలిసి మండల అభివృద్ధిపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామం ప్రతి మండలం ప్రతి జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోవడం ఖాయమన్నారు.గత ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో అతలాకుతలమైన రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మళ్లీ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందన్నారు. మండల అభివృద్ధిలో తనతోపాటు ప్రతి ఒక్కరు నాయకులని కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగెం హన్మంత్ ముదిరాజ్,మొగులప్ప,రాఘవపూర్ మాజీ వెంకటయ్య అక్కంపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెములలోని కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య



కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మహిళలకు పలు సూచనలు చేస్తున్న అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 23) : ఘట్‌కేసర్ మండలం కొర్రెముల గ్రామంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని గురువారం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిషేక్ అగస్త్య సందర్శించి పరిశీలించారు. ఈ మేరకు పాఠశాలలు వేసవి సెలవులు ముగించుకొని తిరిగి ప్రారంభం అయ్యే లోపు విద్యార్థులకు దుస్తువులు అందించే విధంగా మహిళలు పనిలో వేగం పెంచాలని సూచించారు. అవసరమనుకుంటే గ్రామంలో కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలను గుర్తించి వారి సహాయం తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయక సంఘం మహిళలు, అధికారులు తదితరలు పాల్గొన్నారు.

## ఏయూ నేషనల్ స్టూడెంట్ ఫోరమ్ (ఏయుఎన్ఎస్ఎఫ్) 2.0 రెండో ఎడిషన్ పోస్టర్ ఆవిష్కరణ




ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 23): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో యూనివర్సిటీ నేషనల్ స్టూడెంట్ ఫోరమ్ (ఏయుఎన్ఎస్ఎఫ్)2.0 రెండు రోజులపాటు రెండో ఎడిషన్ నిర్వహించినట్లు కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. జూన్ 18 నుండి 20 వరకు జరిగే ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఏయూ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి విజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఇన్స్పైర్ చేంజ్ ఇన్నోవేట్ గ్లోబల్లి ట్యాగ్ లైన్‌తో జరుగు ఈ కార్యక్రమంలో ఆలోచన శక్తి, నాయకత్వం, సమస్యల పరిష్కార నైపుణ్యాలను మెరుగు పరచడం మార్పును తీసుకురావడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఈ ఫోరంలో వివిధ రాష్ట్రాల నుండి 200 మంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రాటజీ మరియు ప్లానింగ్ డైరెక్టర్ శ్రీ అనురాగ్ పల్లా, ఏయుఐఎస్ సి క్లబ్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ డాక్టర్ నరేందర్ సింగ్, మరికొంతమంది ఫ్యాకల్టీ సభ్యులు, ఏయుఐఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# పన్నులపై ఉన్న శ్రద్ధ... ప్రజల సమస్యలపై ఉండదా

▶▶ స్థానిక కౌన్సిలర్ పట్టించుకోరు కనీసం కమిషనర్ అయిన పట్టించుకుంటారా ▶▶ జల్ పల్లి 16,17 వార్డులలో రోడ్లపై డ్రైనేజీ నీటితో జనం అవస్థలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):జల్ పల్లి మున్సిపాలిటీలో ఇంటి పన్నులపై ఉన్న శ్రద్ధ మున్సిపల్ కమిషనర్ కు ప్రజల సమస్యలపై ఉండదా అని ప్రశ్నిస్తున్నారు శ్రీరామ కాలనీ ప్రజలు.నెలల తరబడి వీధులలో ఉన్న రోడ్లపై డ్రైనేజీ నీరు పారుతున్న పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు. రోడ్లు వేయకున్నా పర్వాలేదు కనీసం డ్రైనేజీ సమస్యలకైనా శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ 16వ వార్డు, 17వ వార్డు బృందావన కాలనీ లో గత కొన్ని నెలలుగా వీధులలో ఉన్న రోడ్డుపై డ్రైనేజీ మురుగు పారుతుంది.అక్కడున్న స్థానిక ప్రజలు డ్రైనేజీ మురుగుతో అవస్థలు పడుతూ,కంపుతో భరించలేని దుర్వాసనతో అనారోగ్యాలకు గురవుతున్నారు.సంవత్సరాల తరబడి ఇక్కడే నివసిస్తున్నాము మున్సిపల్ అధికారులకు ఇంటి పన్నులు కడుతున్నాము.అధికారులకు పన్నులపై ఉన్న శ్రద్ధ కాలనీలో డ్రైనేజీ సమస్యలపై ఉండదా అని ప్రశ్నిస్తున్నారు.వీధులలో రోడ్లు వేయకున్నా పర్వాలేదు కానీ డ్రైనేజీ సమస్యలు మాత్రం తీర్చండి అని వేడుకుంటున్నారు.స్థానిక 17వ వార్డు కౌన్సిలర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు,కనీసం మున్సిపల్ కమిషనర్ అయిన సమస్యలు పట్టించుకోవాలని కోరుతున్నారు.దిన దినాన శ్రీరామ కాలనీలో జనాభా పెరుగుతుంది తప్ప అభివృద్ధి మాత్రం జరగడం లేదు అంటున్నారు.డ్రైనేజీ సమస్య ఇలానే ఉంటే రాబోయే వర్షాకాలంలో మరింత దారుణమైన పరిస్థితి నెలకొని డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ లాంటి రోగాలు ప్రభలే ప్రమాదం పొంచి ఉందంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అక్కడున్న స్థానిక ప్రజలు షేర్ సింగ్ యోగి,విజయ్, వికాస్, మహదేవ్, గోపాల్ కోరుతున్నారు.

# నేడే బీజేఎంసీ రెండవ మేయర్ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 23) : గత కొంత కాలంగా ఉత్కంఠభరితంగా ఉన్న మేయర్ ఎన్నికకు శుక్రవారం తెరపడనుంది. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మొదటిమేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో బుర్ర మహేందర్‌గౌడ్ మేయర్ పదవిని కోల్పోయాడు. ఖాళీ అయిన మేయర్ పదవి ఎన్నికను కలెక్టర్ ఈ నెల 24 వ తేదీన చేపట్టాలని ఆదేశించడంతో శుక్రవారం కార్పోరేషన్ కమిషనర్ సమక్షంలో మేయర్ ఎన్నిక జరగనుంది. మేయర్ పీఠాన్ని మొదటి మహిళగా మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ దక్కించుకోనున్నారు. ఆమెకు మద్దతుగా 12 మంది కాంగ్రెస్, ఇద్దరు బీఆర్ఎస్, ఇద్దరు బీజేపీ కార్పొరేటర్లు నిలువగా, మరో ఐదు మంది మద్దెల లతా ప్రేమ్‌గౌడ్‌కు వ్యతిరేకంగా మద్దతు ఇస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీ పెద్దలు స్థానిక సంస్థలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది. దీనిలో భాగంగా బీజేఎంసీలో కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థిని ప్రకటించనున్నారు.

# లక్ష్మిచెన్నకేశవస్వామి కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

– సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 23): లక్ష్మచెన్నకేశవస్వామి కరుణా కటాక్షం చేకూరి రాష్ట్ర ప్రజలంతా సుభక్షంగా ఉండాలని సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మనర్సింహ్మారెడ్డి ఆకాంక్షించారు. సమాజహితమే లక్ష్యంగా ముందుకు సాగేవారికి లక్ష్మిచెన్నకేశవస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ముచ్చర్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఉట్లపల్లి గ్రామంలో గురువారం ఆలయ ధర్మకర్త లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మి చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో మక్తమాధారం తాజా మాజీ సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నట్లు తెలిపారు. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వేద పండితులు రేవల్లి రాజుశర్మ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా జరిపించినట్లు వివరించారు. కళ్యాణోత్సవ అనంతరం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగిందని అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించినట్లు వివరించారు. బ్రహ్మోత్సవాలకు హాజరైన తమను ఉత్సవ నిర్వాహకులు శాలువాలతో సత్కరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు వెంకట్‌రెడ్డి, ఊటు మహేందర్, మూడ అశోక్, భక్తులు పాల్గొన్నారని లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు.

# కోమటిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కర్ణాకర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 23): రోడ్లు ,భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదిన సందర్భంగా గురువారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి జిల్లా మాజీ కబడ్డీ ఛైర్మన్, తుమ్మలూర్ మాజీ సర్పంచ్ మద్ది కర్ణాకర్‌రెడ్డి శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాజీకి ఫ్రీడమ్ ఆఫ్ ది సిటీ ఆఫ్ లండన్ అవార్డు



నందిగామ, మేజర్‌న్యూస్ (మే 23): విద్య, ఆరోగ్యం, పర్యావరణంకు సంబంధించి హార్ట్‌ఫుల్‌నెస్ మార్గదర్శి, శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు దాజీకి ప్రతిష్టాత్మక ఫ్రీడమ్ ఆఫ్ ది సిటీ ఆఫ్ లండన్ అవార్డు దక్కినట్లు నందిగామ మండల పరిధిలోని కన్హాశాంతివనం నిర్వాహకులు తెలిపారు. గురువారం కామన్‌వెల్త్ సెక్రెటేరియట్‌తో జరిగిన ప్రత్యేక ఒప్పందం, పర్యటనలో భాగంగా ఆయనకు లండన్ గిల్డ్‌హాల్ అవార్డును ప్రదానం చేసినట్లు తెలిపారు. హార్ట్‌ఫుల్‌నెస్ మార్గదర్శిగా, దాజీ ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలకు ధ్యానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వారి జీవితాలలో పరివర్తన తీసుకురావడానికి ఎంతో సహాయపడిందని తెలిపారు. ఈ మేరకు దాజీకి ఫ్రీడమ్ ఆఫ్ ది సిటీ ఆఫ్ లండన్ అవార్డు దక్కడం పట్ల శాంతివనం నిర్వహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్రీడమ్ ఆఫ్ ది సిటీ ఆఫ్ లండన్ అవార్డ్ అనేది లండన్ నగరం యొక్క శక్తిని చాటిచెప్పే గొప్ప గౌరవమని, ఈ అవార్డును గతంలో అందుకున్నవారిలో ఆర్చ్ బిషప్ డెస్మండ్ టుటు, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు నెల్సన్ మండేలా, భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ తదితర ప్రముఖులు ఉన్నట్లు, ఈ గొప్ప అవార్డు దాజీకి దక్కడం ఆనందంగా ఉన్నట్లు తెలిపారు. సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ పాలసీ ఛైర్మన్ క్రిస్ హేవార్డ్, సంస్థ ఫ్రీడమ్ అప్లికేషన్స్ సబ్–కమిటీ చైర్ పర్సన్ రెహానా అమీర్‌లు దాజీ ( కమలేష్ పటేల్) ని ఈ అవార్డుకు నామినేట్ చేసినట్లు చెప్పారు. దాజీకి లభించిన అరుదైన గౌరవం లండన్‌లో ఉన్న హార్ట్‌ఫుల్‌నెస్ వాలంటీర్లు, అభ్యాసులందరికే గాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న హార్ట్‌ఫుల్‌నెస్ వాలంటీర్లు మరియు అభ్యాసులందరికీ లభించిన గౌరవంగా భావిస్తున్నట్లు కన్హాశాంతివనం నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.



# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 23)ఃవిలువలతో కూడిన విద్యనేర్చుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని గణిత శాస్త్రం ఉపాధ్యాయులు శారద తెలిపారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2004-06 సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో చదువుకున్న విద్యార్థులంతా గురువారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా అప్పట్లో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అంతకు ముందు పూర్వవిద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటు ఆనందం వ్యక్తం చేశారు, ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వవిద్యార్థులు సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులు శారద మాట్లాడుతూ.... చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందన్నారు. తమ పిల్లలకు ఆస్తులు అంతస్తులు ఇవ్వకపోయిన మంచి చదువులు చెప్పించాలని సూచించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పించాలన్నారు. అప్పటికి ఇప్పటికి చాలా మార్పులు వచ్చాయన్నారు. కష్టపడితే ఫలితం వస్తుందన్నారు. 18 సంవత్సరాల తర్వాత పూర్వవిద్యార్థులందరు ఒక్కచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితంలో మరింత అభివృద్ధి చెంది సమాజ అభివృదిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు నవాజ్, రమేష్, రంగయ్య, శ్రీనివాస్ పూర్వవిద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

● మేడ్చల్ అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
● పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 23): జిల్లాలో కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం రోజున ఘట్కేసర్ మండలం, ఎదులాబాద్, మాదారం గ్రామాలలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు. ఐకేపి ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి అక్కడ రైతులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం ధాన్యం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని,సేకరించిన ధాన్యం వెంటనే లారీలలో లోడ్ చేయించి ఎప్పటికప్పుడు నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావు లేకుండా చూడాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా తార్పాలిన్, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకొని అధికారులు వరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించా లన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థ వంతంగా నిర్వహిస్తూ తుది దశకు చేర్చాలని అన్నారు. ఇదే స్ఫూర్తితో పని చేస్తూ పూర్తిస్థాయి లక్ష్యానికి అనుగుణంగా దాన్యం సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని తద్వారా రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

9లక్షల నిధుల దుర్వినియోగంపై దోమ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు రాకొండ గ్రామస్తుల ధర్నా



మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న రాకొండ గ్రామస్తులు



మండల ప్రజా పరిషత్ అధికారికి మెమోరండం ఇస్తున్న గ్రామస్తులు.

దోమ, మేజర్‌న్యూస్ (మే 23): రాకొండ గ్రామపంచాయతీకి సంబంధించిన జీపి జనరల్ ఫండ్/కేంద్ర ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగం గురించి దోమ మండల పరిషత్ కార్యాలయం ముందు దర్నా చేసి రాకొండ గ్రామస్తులు మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా రాకొండగ్రామ మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, ఉపసర్పంచ్ కొత్త జంగయ్య మరియు గ్రామ ప్రజలు మాట్లాడుతూ... గత రెండు నెలల కింద వచ్చినటువంటి గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్ మాజీ సర్పంచ్ మరిది చాపల నర్సింలుతో కుమ్మక్కై గ్రామ పంచాయతీలోని 9లక్షల నిధులను తప్పుడు లెక్కలు చూపించి కాజేయడం జరిగిందని వినతి పత్రంలో తెలిపారు. గతంలో కూడ గ్రామసభ నిర్వహించి అట్టి గ్రామసభలో గతంలో కూడా ఇదే చాపల నర్సింలు తప్పుడు బిల్స్, తప్పుడు ఓచర్స్ పెట్టడం కారణంగా అదేవిదంగా ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ, పంచాయితీ రాజ్ ఏఈలు గ్రామాన్ని సందర్శించకుండా, పనులను పరిశీ లించకుండా తమ ఇష్టానుసారంగా తప్పుడు ఎంబిలు చేస్తూ తనకు అనుకూల ప్రదేశానికి రాపించుకొని డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు.

గతంలో కూడ బి. రవికుమార్ పనిచేసిన బొంరాస్ పెట్ మండలం కాకర్లగండి తండాగ్రామ పంచాయితీలో కూడ ఇతనిపై అనేక అవినీతి ఆరోపణలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నాయన్నారు. ఇలాంటి గ్రామ కార్యదర్శి మా గ్రామంలో ఉంటే గ్రామానికి గ్రామ ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యదర్శి వల్ల గ్రామ అభివృద్ధి కుంటూ పడుతుందాన్నారు. కావున వెంటనే ఈ 9 లక్షల నిధుల దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ జరిపి రాకొండ గ్రామ కార్యదర్శి రవికుమార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు జి.నర్సిములు. బండి చిన్న నర్సిములు, మరియు మజ్జిగ వెంకటయ్య, సంతోష్,బండి నరసింహులు, బండి జంగయ్య, బండి నరసింహులు,చాపల శ్రీనివాస్,కొత్త చంద్రయ్య,మజ్జిగ నరసింహులు,మజ్జి వెంకటయ్య, కావలి లక్ష్మయ్య, మజ్జిగ మహేష్, మజ్జిగసంతోష్, మజ్జిగ శ్రీనివాస్ ,తదితరులు పాల్గొన్నారు.

# రాంపల్లిలో అలస్కా ప్లే స్కూల్ ప్రారంభం

ముఖ్య అతిధిగా హజరైన
నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర, మేజర్‌న్యూస్:రాంపల్లిలో అలస్కా ప్లే స్కూల్‌ను నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి ప్రారంభించారు. గురువారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంకు చైర్మన్ చంద్రారెడ్డి ముఖ్య అతిధిగా హజరైయ్యారు. చిన్నారులను పాఠశాలల వైపు నడిపించేందుకు ఓ ఆహ్లాదకరమైన వాతావరణంను కల్పించే దిశగా ప్లే స్కూల్‌ను రాంపల్లిలో ఏర్పాటు చేయడం శుభపరిణామంగా ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఘట్కేసర్ ఎంపిపి ఎనుగు సుదర్శన్ రెడ్డి, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, కౌన్సిలర్లు ఎలిజాల నాగేష్, బుద్ధవరం లక్ష్మీ వేణుగోపాల్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంత రెడ్డి, మాజీ జెడ్పిటిసి మునిగంటి సురేష్, మాజీ ఎంపీటీసీ బలరాం, రామారావు బాలేష్, ఏనుగు రాజిరెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ నల్లోల కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కప్పగార్ల కర్ణాకర్, మంచాల మహేందర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



అలస్కా ప్లే స్కూల్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

● పాంబండ గిరి ప్రదక్షిణలు పాల్గొనడం ఆనందంగా ఉంది
● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



గిరి ప్రదక్షిణలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 23):ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం బండవెల్కిచర్ల గ్రామ శివారులోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏకశిలా పర్వతంపై కొలువై ఉన్న శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి స్వాగత ద్వారం వద్ద ప్రత్యేక పూజలు చేసి నాలుగు కిలోమీటర్ల మేర కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీరామచంద్రుడు స్వయంగా ప్రతిష్టించిన రామలింగేశ్వర స్వామి కొలువైన ఉన్న పాంబండకి ప్రదక్షిణ చేస్తే మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేన్న ఈశ్వరప్ప, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, హిందూ ఉత్సవా కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గిరిప్రదక్షిణ చేస్తున్న భక్తులు.

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు

# గడువు లోపు పూర్తి చేయాలి

## ఎంపీడీవో రామకృష్ణ నాయక్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రామకృష్ణ నాయక్.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 23):అమ్మ ఆదర్శ పాఠశాల పనులు గడువులోగా పూర్తి చేయాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మ ఆదర్శ పాఠశాల పనులో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఉపాధి హామీ కూలీలకు వందరోజుల పని చూపించాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ కరీం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకుడి మృతికి సంతాపం



వడ్ల రాములు భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 23): కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్ల రాములు మృతి చెందారు. గురువారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు అంబయ్యగౌడ్, సాయిలు, గోపాల్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్ తదితరులు వడ్ల రాములు మృతికి సంతాపంగా పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాలయం దినదినాభివృద్ధి చెందుతుంది : పరిత్యాగి పురుషోత్తం మహారాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 23): వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయం అనతి కాలంలోనే గొప్ప వైభవాన్ని సంతరించు కుంటుందని ఉత్తర్‌ఖాండ్ ప్రముఖ స్వామీజీ పరిత్యాగి పురుషోత్తం మహరాజ్ ఆశ్వీరచనాలు అందించారు. కందుకూరు మండలం లేమూర్‌లో 5 వందల సంవత్సరాల చరిత్ర కలిగిన వెంకటేశ్వర స్వామి దేవాలయం పునఃరుద్ధరణ భాగంగా వైశాఖ బుద్ధ పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ వ్ర తం కార్యక్రమంలో నిర్వహించారు. గురువారం పుణ్యక్షేతం శ్రీశైలం పర్యటనలో భాగంగా స్వామీజీ దేవాలయం సందర్శించారు. దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తున్న నిర్వహకులను అభినందించి ఆశ్వీర్వదించారు. కార్యక్రమంలో కోరుపోలు రాణప్రతాప్‌రెడ్డి, రామ్ ప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, గూడూరు మధుకర్‌రెడ్డి, డిల్లీ బాలకృష్ణ, సూరంపల్లి సురేష్, మహదేవ్ త్రిపాఠి, తోశాంత్ త్రివేది, నవీన్‌రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో బస్తి దవఖానలో.. మెరుగైన వైద్యం అందించాలి

▶▶ ప్రభుత్వ ఆసుపత్రిలో ఏఎన్ఎంలతో సమావేశం

▶▶ యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష

యాచారం మేజర్ న్యూస్ (మే 23): పల్లెల్లో బస్తి దవాఖానా లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ కొప్పు సుకన్య భాష అన్నారు. గురువారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, ఏఎన్ఎం లతో యాచారం ఎంపీపీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యంపై నమ్మకం కలిగేలా వైద్యులు పనిచేయాలని ఆమె కోరారు. ఆస్పత్రిలో మౌలిక వసతులను రోగులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో 12 బస్తి దావకానాలు ఉండగా.. వాటిని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. పల్లెల్లో 24 గంటలు



వైద్యులు అందుబాటులో ఉండాలని మెడికల్ ఆఫీసర్ రాజ్యలక్ష్మి తో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు. ఏఎన్ఎంలు. పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలలో పరిశుభ్రత పాటించండి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 23) గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేసి పరిశుభ్రంగా ఉంచాలని రంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామపంచాయతీని సందర్శించి గ్రామంలోనిడంపింగ్ యార్డ్ , స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనం, నర్సరీ, క్రీడా ప్రాంగణం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచవలసిందిగా ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీ ఓ శ్రీలత, పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్ పాల్గొన్నారు.

# మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జక్కంశెట్టి కనక మహాలక్ష్మి కుమార్తె పుట్ట లక్ష్మీ శిరీష వయస్సు 24 సంవత్సరాలు. 3 సంవత్సరాల క్రితం ఆమె కుమార్తె వివాహం పుట్ట నరేంద్రకు ఇచ్చి పెద్దల సమక్షంలో వివాహం జరిపించారు. 2021 నవంబర్ నెలలో వారు జీవనోపాధి కోసం తుక్కుగూడకు వచ్చారు. ఈనెల 19న తన అల్లుడు ఒక అమ్మాయిని తన ఇంటికి పిలిపించి తనతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని కనక మహాలక్ష్మికి తెలియడంతో ఈనెల 21న తుక్కుగూడ లోని తన కూతురు ఇంటికి వచ్చి పెద్దల సమక్షంలో చర్చించారు. ఇదిలా ఉండగా అదే రోజు 6:41 గంటలకు తన కూతురు ఉంటున్న ఇంటి యజమాని ఇల్లు ఖాళీ చేయమని చెప్పడంతో ఆమె కూతురు అద్దెకు ఇల్లు వెతకడానికి వెళ్ళింది. కానీ ఇప్పటివరకు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆమె చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని కనకమహాలక్ష్మి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 23) : రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆకాష్ శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

ఆమనగల్ మేజర్ న్యూస్ ( మే 23) ఆమనగల్లు విద్యుత్ సబ్ డివిజన్ లోని ఈనెల 24.05.2024నాడు 33%ఖ౦% పోలేపల్లి లైన్లో చెట్లు తొలగించే కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంత పీడర్ పై ఉన్న ఆయా గ్రామములో మరియు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫీడర్ల పైన ఉన్న ఇండస్ట్రీస్ కిఅలాగే 11%ఖ౦% విట్టెపల్లి ఫీడర్లో ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 12.00 గం. ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఏఈ సీతారాములు తెలిపారు. అదేవిధంగా 11%ఖజ% ఆమనగల్ రూరల్ మంగల్ పల్లి లైన్లో మధ్యాహ్నం 2.00 గం.ల నుండి 5.00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## వైభవంగా నరసింహస్వామి కల్యాణ మహోత్సవ వేడుకలు

దుండిగల్ మేజర్ న్యూస్ : గాజులరామారం నల్లగుట్ట నరసింహస్వామి వారి జయంతి సందర్భంగా రెండవ రోజు అభిషేకం, కల్యాణ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభిపూర్ రాజు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రామ్ రెడ్డి, పుప్పాల భాస్కర్, బీఆర్ఎస్ నాయకులు కస్తూరి రఘు, ముసఖాన్ చిన్న చౌదరి, ఆంజనేయులు విజయ్ కుమార్, నాయకులు ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర సేనగుప్తా, యాదగిరి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు....

★ముడిమాల్య సొసైటీలో అందుబాటులో ఉన్న విత్తనాలు

★ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్ రెడ్డి



చేవెళ్ల, మేజర్ న్యూస్ (మే 23):ముడిమాల్య సొసైటీ కార్యాలయంలో సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ముడిమాల్య సొసైటీ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ వానకాలం సీజన్ కు 60% సబ్సిడీ పై పచ్చి రొట్ట, జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, జనుము 240 క్వింటాళ్ళు, జీలుగ - 8.7 క్వింటాళ్ళు ఉన్నాయన్నారు. జనుములు 40 కిలోల బస్తా సబ్సిడీ పోగా రూ. 1448, జీలుగ 30 కిలోల బస్తా రూ. 1116 రైతులు చెల్లించాలన్నారు. మండలం లోని అవసరం ఉన్న రైతులు పట్టా పాసు పుస్తకం , ఆధార్ జిరాక్స్ కాపీలతో సంబందించిన రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి దగ్గర పర్మిట్ తీసుకొని ముడిమ్యాల సొసైటీలో విత్తనాలు తీసుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు కోరారు.

# స్వామివారి కృపతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

★చేవేళ్ల బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

★ ఉట్లపల్లిలో చెన్నకేశ్వర స్వామి కళ్యాణంలో పాల్గొన్న కొండా



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 23):భగవంతుని కరుణా కటాక్షాలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని బీజేపీ నాయకులు చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కందుకూరు మండలం ఉట్లపల్లి గ్రామంలో శ్రీలక్ష్మి చెన్నకేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భగవంతుని నామస్మరణతో ఆధ్యాత్మిక చింతన కలిగిఉండాలని అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, చేవేళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మణ్, జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ మల్లేష్ యాదవ్, జిట్ట రాజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బక్క మల్లేష్, ప్రధానకార్యదర్శులు నిమ్మ అంజిరెడ్డి, ఊటు మహేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు గాలికొదిలేస్తున్న అధికారులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 23):ప్రజా సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటతో ప్రజలు త్రివ ఇబ్బందులకు గురవుతున్నారు. అభివృద్ధి పనులన్నీ కాంట్రాక్టర్ల వ్యవస్థలో కొనసాగడం.. వాటిపై అధికారుల నిఘా లేకపోవడంతో తమకిష్టమొచ్చినట్లు పనులు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట గ్రామం,మహమూద్ కాలనీతో పాటు ఉస్మాన్ నగర్, షాహిన్ నగర్ ప్రధాన రహదారి, వాదీ ఏ ముస్తఫా, పహాడీ షరీఫ్, శ్రీరామ కాలనీ, తదితర బస్తిలలో గత నెల రోజులుగా వీధి లైట్లు వెలగడం లేదు. దీనికి తోడు సరైన రహదారులు, డ్రైనేజీ లైన్లు లేకపోవడంతో రాత్రుల్లో వచ్చే సమయంలో రోడ్లపై ఉన్న గుంతలు కనబడగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయా కాలనీవాసులు వాపోతున్నారు. వెలగని లైట్లకు మరమ్మతులు చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను కోరగా ఢిల్లి నుంచి సామగ్రి వస్తేనే బిగిస్తామని అంతకన్నా ఏమీ చేయాలేమని చెబుతున్నారు. మరికొన్ని చోట్ల మిట్టమధ్యాహ్నం స్తంభాలకు లైట్లు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతుందని ఉన్నతాధికారులు స్పందించి వెలగని వీధి లైట్లపై దృష్టి సారించాలని ఆయా కాలనీవాసులు కోరుతున్నారు.

# మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్ హైకోర్టు తీర్పునివ్వడం హర్షించదగ్గ పరిణామం

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మే 23)ః మతపరమైన రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పశ్చిమబెంగాల్ హైకోర్టు తీర్పునివ్వడం హర్షించదగ్గ పరిణామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. భారతదేశంలో ఉన్న ఓబీసీలు అంత గర్వించబడే విధంగా నిన్న వెస్ట్ బెంగాల్ లోని అక్కడి హైకోర్టు పశ్చిమ బెంగాల్లోని మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటి నిర్ణయం తీసుకుందన్నారు. 2010 సంవత్సరము నుండి ఓబీసీల యొక్క రిజర్వేషన్లను కట్ చేస్తూ మతపరమైన రిజర్వేషన్లను 77 ఉప కులాలైన ముస్లింలకు ఇవ్వడం జరిగిందన్నారు. అదేవిధంగా బంగ్లాదేశ్ లాంటి రాష్ట్రాల నుండి వచ్చిన రోహింగ్యాలకు ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు మమతా బెనర్జీ ప్రభుత్వం హక్కులు కల్పించడం దారుణమైన విషయమని దీనిని గమనించిన పశ్చిమబెంగాల్ హైకోర్టు అట్టి ఉత్తర్వులు చెల్లదని తీర్మానించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, ఓ బి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఘనపురం వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ విజయ్, మండల ప్రధాన కార్యదర్శులు సిహెచ్ హనుమంతు, నర్సింహారెడ్డి, ఓ బిసి మండల అధ్యక్షులు మహేష్, మండల కార్యదర్శి అన్నసారం శ్రీశైలం,మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్, గణపురం రామచంద్రయ్య,రాములు, వెంకట్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా మహిళ మృతి



మృతి చెందిన మహిళ.

దోమ, మేజర్‌న్యూస్ (మే 23)ః అనుమానస్పదంగా మహిళా మృతి చెందిన సంఘటన వికారాబాద్ జిల్లా దోమ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దోమ మండల పరిధిలోని దాదాపూర్ తండా కు చెందిన పాతావత్ బాలమ్మ భర్త తుక్యానాయక్ (65 ) కులం లంబాడి, వృత్తి- వృద్యాప్యం వల్ల ఖాళీ, వారికి నలుగురు కొడుకులు ఒక కూతురు కలదు.మేము అందరు విడివిడిగా ఇల్లు కట్టుకొని తొండాలోనే ఉంటున్నాము. మా అమ్మ ఒక్కటే ఇంటిలో ఒక్కతే ఉండేది. ప్రతి రోజు మా అమ్మ మా ఇంటి దగ్గర తిని వచ్చి తన ఇంట్లో పడుకునేది ఎప్పటిలాగానే తిన్ని బుధవారం 7:30 లకు ఇంటికి వెళ్ళిపోయి తన ఇంట్లో పడుకున్నది. మరుసటి రోజు నాడు ఉదయం అందాజ 6 గంటలకు నేను ఇంటి దగ్గం ఉండగా మా తండా వాసి అయిన కదవాత్ సువలమ్మ, మా ఇంటి దగ్గరకు వచ్చి మీ అమ్మ పలకుండా పడి ఉన్నది, అని చెప్పగా వెంటనే నేను అక్కడికి వెళ్ళి చుండగా మా అమ్మ గొంతు పై భాగంలో గాయాలు అయి నోటి నుండి నురుగవచ్చి చనిపోయి ఉన్నది. మరియు ఎడమ ముక్కుకు గల బంగారు పోగు కూడా కన్పించడం లేదు. ఇట్టి మా అమ్మ మరణపై అనుమానం మా తండా వాసి అయిన సభావత్ గోపాల్ తండ్రి బాలు నాయక్ కలదు. ఎందుకంటే ఇంతకు ముందు కూడా మా అమ్మతో కొట్లడినాడు. కావునా తగు చర్య తీసుకోగలరని దరఖాస్తు ఇవ్వగా, ఇట్టి దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, మృతురాలిని పోస్ట్ మార్టం కొరకు పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని దోమ ఎస్ఐ ఆనంద్ కుమార్ తెలిపారు.

# ఓట్ల లెక్కింపుపై పూర్తి అవగాహన అవసరం

### జిల్లా స్థాయి శిక్షకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 23)ః పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కిం పు ప్రక్రియ పై ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలపై కౌంటింగ్ సూపర్ వైజర్లు,అసిస్టెంట్లు పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా స్థాయి శిక్షకులు అన్నారు.గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లోని ప్రజావాణి హల్ లో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించి, కౌంటింగ్ సూపర్వైజర్ మరియు కౌంటింగ్ అసిస్టెంట్లకు ,శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్టిక్ లెవెల్ ట్రైనర్స్ కౌంటింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ శిక్షణ మరియు ఈవీఎం కౌంటింగ్ శిక్షణ పై డిస్టిక్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ పి. తిరుమలేష్, వి. గోపాల్, రంగాచారి,జిల్లా శిక్షణ నోడల్ ఆఫీసర్ కేశురాంలు సిబ్బందికి సవివరంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన కొత్లాపూర్ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

### భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు



దేవాలయం, రేణుకా ఎల్లమ్మ



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మే 23)ః భక్తులు కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పు దైవంగా మారిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాలు శుక్రవారం తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా ప్రారంభమైనాయి తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర తో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు. ముఖ్యంగా నూతన వధూవరులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని వారి ముక్కులు తీర్చుకుంటారు. నెల రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తారు జాతర ప్రధాన కటమైన జూన్ 7వ తారీకు రథోత్సవాన్ని నిర్వహిస్తారు దీనితో పాటు జరిగే సిడి ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వివిధ రాష్ట్రాల నుండి రైళ్లలో ఉత్సవాన్ని వీక్షిస్తారు. అమ్మవారు కోరిన కోరికలు తీరుస్తారని వారి నమ్మకం దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇలాంటి అసౌకర్యం కలగకుండా దేవదాయ శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని నీటి సౌకర్యం కొరత లేకుండా ప్రత్యేక దృష్టిసారించారు. వాహనాల పార్కింగ్కు ఐదు ఎకరాల స్థలాన్ని ఏర్పాటు చేశారు జూన్ 22 నాటికి ఉత్సవాలు పూర్తవుతాయని అప్పటివరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్ వెల్లడించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి ఆవు బలి



మృతి చెందిన ఆవు

బషీరాబాద్ మేజర్ న్యూస్ (మే 23)ః బషీరాబాద్ మండల పరిధిలోని అల్లాపూర్ (బి) గ్రామ శివారులో విద్యుత్ తీగ తగిలి ఆవు మృతి చెందిన సంఘటన గురువారం రోజున ఉదయం చోటు చేసుకుంది. బాధిత రైతు సురేష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి మూడు రోజుల క్రితం ఈదురుగాలుల వర్షానికి విద్యుత్ సరఫరా లేదని విద్యుత్ అధికారులకు ఎంత చెప్పినా పట్టిం చుకోలేదని, గురువారం ఉదయం సమయం సుమారు 10 గంటలకు ఆవు మేత కు తీసుకెళ్లడంతో అక్కడ తెగిపడ్డ విద్యుత్ తీగ ఆవు కు తలిగి అక్కడకక్కడే ఆవు మృతి చెందిందని, నెలరోజుల క్రితం ఆవు లేగా దూడకు జన్మనిచ్చింది ఇప్పుడు లేగా దూడ పరిస్థితి ఏంటి.ఈ ఆవు మృతి చెందడం వలన రైతు కు తీవ్ర నష్టం కల్గిందని.వెంటనే ఉన్నత అధికారులు స్పందించి రైతు ను ఆదుకోవాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ నాయకుడిపై దాడి ఒకరి రిమాండ్

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 23) : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుపై జరిగిన దాడి కేసులో ఒకరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన ఘటన పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై శివకృష్ణ తెలిపిన ప్రకారం... ఈనెల 6వ తేదీన అన్నోజిగూడలోని టింబర్ డిపో వద్ద ఒంటరిగా ఉన్న పోచారం మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డిపై అన్నోజిగూడకు చెందిన కె.కిరణ్ రెడ్డి(34) పాత కక్షలను దృష్టిలో పెట్టుకుని దాడి చేసి గాయపరిచాడు. దీంతో కేసు నమోదు చేసిని పోలీసులు గురువారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 23): వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పెద్దనందిగామ, పర్సా పూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. కేంద్రా ల్లో ఇప్పటి వరకు రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యం వివరా లను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తుండటంతో కొనుగోలును వేగవంతం చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు.

# సన్న వడ్లకు బోనస్ అందించాలి

### బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కే.వెంకటేశ్వర్లు



విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కే.వెంకటేశ్వర్లు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 23): కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులను ఆదుకుంటామని చెప్పి రైతుల నడ్డి విరుస్తుందని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ కే.వెంకటేశ్వర్లు ఆరోపించారు. స్థానిక ఐబీలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించాలని, అదే విధంగా స్థానిక ప్రభుత్వాసుపత్రిలో డయాగ్నస్టిక్ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు అందించాలన్నారు. రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ 42 శాతం అమలు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. సమావేశంలో పాటిమీదిపల్లి శ్రీను, అన్నారం కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చి పోయిన చైన్ స్నాచర్లు

● తల్లి కూతుర్లు కిందపడిన వదలని దొంగలు ● ఇద్దరికి తీవ్ర గాయాలు, గోల్డ్ చైన్ అపహరణ

ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్( మే 23) : టూవీలర్‌పై వెళ్తున్న యువతి మెడలోని గోల్డ్ చైన్‌ను గుర్తు తెలియని దొంగలు లాక్కెళ్లిన ఘటన పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్ పరిధి అన్నోజిగూడలో గురువారం జరిగింది. ఈ ఘటనలో తల్లి కూతురులకు తీవ్ర గాయాలు అయ్యాయి. టూ వీలర్ కింద పడి గాయాలకు గురైన వదలకుండా కూతురు మెడలోని తులం గోల్డ్ చైన్ లాక్కెళ్లిన వివరాలు పోచారం ఐటీసీ పోలీసులు తెలిపిన ప్రకారం. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి అన్నోజిగూడ ప్లై ఓవర్ బ్రిడ్జ్ పై ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సీ నగర్ కు చెందిన ఎర్ర సునీత తన కూతురు శ్రీజ తో కలిసి టూ వీలర్ పై జోడిమెట్ల నుండి ఘట్ కేసర్ వైపు వెళుతూ అన్నోజిగూడ ప్లైఓవర్ బ్రిడ్జ్ మిడిల్ కు చేరుకున్నారు. వెనకాల నుండి ద్విచక్ర వాహనంపై గుర్తుతెలియని ఇద్దరు దుండగులు వెనకాల కూర్చున్న కూతురు శ్రీజ మెడలోని గోల్డ్ చైన్ లాక్కున్నారు. దీంతో తల్లి కూతురులకు కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. అయినా వదలకుండా శ్రీజ మెడలోని గోల్డ్ చైన్ లాక్కుపోయారు. విషయం తెలుసుకున్న పోచారం ఐటీసీ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక నీలిమ హాస్పిటల్ కు తరలించారు. దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులు పోలీసుల కళ్ళు కప్పి పారిపోయారు. బాధితురాలి కంప్లైంట్ మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.



అన్నోజిగూడలో చైన్ స్నాచర్ల దాడిలో గాయపడిన బాధితురాలు సునీత.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆలయ జ్ఞాపిక అందజేత.

రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు స్వామివారి చిత్రపటంతో ఘనంగా ఆశీర్వచనం అందజేసిన ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిలు...

కీసర,మేజర్ న్యూస్ః

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యంను వెంటనే సేకరించాలి

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

ఘట్కేసర్, మేజర్ న్యూస్(మే, 23): వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మిగిలి ఉన్న ధాన్యంను వెంటనే సేకరించాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మండలంలోని మాధారం, ఎదులాబాద్ పరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి ధాన్య సేకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు కేంద్రానికి ధాన్యం తీసుకురాగానే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలన్నారు. ఆకాల వర్షాలు కురుస్తున్నదున దాన్య సేకరణలో జాప్యం లేకుండ చూడాలని అధికారులను ఆదేశించారు. . రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యసేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారులకు ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యహరించాలని తెలిపారు. అన్నిశాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో ధాన్య సేకరణ కేంద్రాల్లో సరిపోను గన్ని బ్యాగులు, తార్పాలిన్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. ధాన్యసేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి అధికారులకు ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండి బాధ్యతగా వ్యహరించాలని తెలిపారు. అన్నిశాఖ అధికారులు సమన్వయంతో జిల్లాలో ధాన్య సేకరణ పూర్తి చేయాలన్నారు. దాన్యంను సేకరించిన వెంటనే ట్యాబ్లోకి అప్లోడ్ చేసి రైతులకు బిల్లులు సకాలంలో వచ్చేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్ నాయక్, డీసీఎంస్ ఉమ్మడి జిల్లా మేనేజర్ పాండురంగం, జిల్లా ఇంచార్జ్ మేనేజర్ వెంకట్ రెడ్డి, ఆర్ఐ పద్మనాభచారి, సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.



# చెవేళ్ల పార్లమెంట్ మనదే...



మణికొండ, మేజర్ న్యూస్ (మే 23)ః చెవెళ్ల పార్లమెంట్ మనదేనని జితేందర్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ గురువారం ప్రభుత్వ ముఖ్య స ల హ దా ర ు డ ు నరేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకర్గం నుండి ఇంచార్జి కస్తూరి నరేందర్ ఆద్వర్యంలో కాంగ్రెస్ గెలుపుకోసం గట్టిగా కృషి చేసామని చెవెళ్ల పార్లమెంట్‌లో అత్యధిక మోజారిటి రావడం ఖాయం అని క్యాడర్ చేసిన కృషిని నరేందర్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు.

# పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## ★ వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మే23): జిల్లాలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం తన చాంబర్ లో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ.... జిల్లాలో జరిగే సప్లిమెంటరీ పదవ తరగతి పరీక్షలు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎండా కాలం దృష్ట్యా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమయానుకూలంగా బస్సులు నడపాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా విద్యుత్తు సరఫరా నిరంతరాయంగా ఉండేటట్లుగా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. విద్యార్థులకు తగిన వైద్య సదుపాయాలు కల్పించాల్సిందిగా వైద్య శాఖ అధికారులకు సూచించారు. జూన్ 3వ తేదీ నుండి జూన్ 11 వరకు వరకు జరిగే ఈ పరీక్షలను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి,ఎంవిఐ జోసేఫ్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ అసమర్ధ విధానాలే పంచాయతీల్లో సంక్షోభానికి కారణం

## ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 23): రాష్ట్రంలో గ్రామ పంచాయతీల సంక్షోభానికి, సమస్యల కు గత బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాలే కారణమని ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మముదరాజ్ ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఏళ్ల కాలంగా బిల్లులు ఇవ్వకుండా అప్పటి సర్పంచులను వేదనకు గురి చేసినట్లు ఆయన విమర్శించారు. కడ్తాల్ మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యాట నర్సింహ్మముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభానికి గత ప్రభుత్వ విధానాలే కారణమని దారితప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నేడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలలో సర్పంచులు చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించి చెల్లించాల్సిన బకాయి డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన నిధులను కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లు చేసిన అభివృద్ధి పనులకు బిల్లు ఇవ్వకుండా దారిమల్లించిందని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా గ్రామాల అభివృద్ధి విషయంలో నిర్లక్షం చేస్తుందని ఆయన ఆరోపించారు. గత రెండేళ్ల కాలంగా కేంద్రం కూడా గ్రామాలకు నిధులు ఇవ్వడం లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, గ్రామాలలో అసంపూర్తి పనులన్నింటిని ఎన్నికల కోడ్ మూగియగానే పూర్తి చేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని యాట నర్సింహ్మముదిరాజ్ పేర్కొన్నారు.

# పాఠశాల మరమ్మత్తు పనులు పరిశీలించిన జిల్లా అడిషనల్ కలెక్టర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 23):మాడ్గుల మండలం గిరికొత్తపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రా థ మీ కో న్న త పాఠశాలను గురువారం రంగారెడ్డి జిల్లా అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల అధికారులతో కలిసి ఆమె అమ్మ ఆదర్శ పాఠశాలగా ఎంపికైన యూపిఎస్‌లో జరుగుతున్న మరమ్మత్తు, అభివృద్ధి పనులను పరిశీలించి పాఠశాలల పునఃప్రారంభం నాటికి మరమ్మత్తు పనులు పూర్తికావాలని ఏ.ఇ కి సూచించారు. అనంతరం మండల పరిధిలోని ఇర్విన్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు వైద్యసేవలందించాలని సూచించారు. అధనపు కలెక్టర్ ప్రతిమాసింగ్ వెంట జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్‌రెడ్డి, డి.ఇ. శ్రీనివాసులు , మండల ఇంచార్జ విద్యాధికారి సర్దార్‌నాయక్, ఇంచార్జ్ ఎంపిడిఓ సరస్వతి, ఎంపిఓ వేజన్న, పంచాయతిరాజ్ ఇంజనీరింగ్‌శాఖ సహాయ ఇంజనీర్ సూర్య వంశీ, ఇర్విన్ పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ రఘురాంనాయక్‌తో పాటు యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, స్థానిక నాయకులు ఉన్నారు.

